## పోకిరీ "కిరికిరి" (చురకలు - 82) - by Parthu

Back Home

ఈ పేజీని పంపండి

సుధీర్ఘ వారాంతం కావటం తో కొంపకొచ్చిన అతిధులు ఏరి, కోరి వుండటం తో, ఈ ఏటి మేటి సంచలనాత్మక చిత్రం "పోకిరీ" మరో సారి చూసే అవకాసం దక్కింది. "పొట్ట విప్పి చూస్తే పురుగులున్నట్టు, తరచి తరచి చూస్తే టెక్నికల్ డిజైన్ డాక్యుమెంట్ లో తప్పులున్నట్టు", ఏ హిట్ చిత్రం అయినా లొసుగులు సహజమే కదా. ఈ సోది కి, పోకిరీ బాక్స్-ఆఫీస్ ప్రభంజనానికి గానీ, ప్రిన్స్ అత్యుత్తమ నటన కి గానీ, పూరి "సూపర్" స్టయిలిష్ టేకింగ్ కి కానీ ఎటువంటి సంబంధం లేదు అని మనవి చేస్తున్నా. పూరి "మీడియా" పై చేసిన చిన్న ఎపిసోడ్, 2nd ఎటెంప్ట్ లో నా చేత "రివర్స్ గేర్" వేయించింది, దాని ని మీతో పంచుకుందామనే ఇది కెలికింది.

షియాజీ వేసిన commissioner పాత్ర లో ఎన్నో ఉన్నత లక్షణాలు కనిపిస్తాయి. మనకి కొన్నిటి మీద ప్రత్యక్ష వైరం వుండదు, కానీ వాటిని అసహ్యించుకోవటమో, ద్వేషించడమో చేస్తుంటాం. ఉదాహరణకి ఒక హీరో నో, క్రికెట్ ప్లేయర్ వున్నాడనుకుందాం. వాడికీ, మీకూ ఎలాంటి వ్యక్తిగత కక్షలూ వుండవ్, కానీ వాడి నటనో, ఆటో మనకి నచ్చదు. కనుక వాడిని కించపరుస్తూ, తీసివేస్తుంటాం, ఇంకా చాతయితే website లలో discussion board లే నేర్చుకున్న కొత్త బూత్లు వాడి మరీ కసి తీర్చుకుంటాం.

అలానే అనిపించినట్టు వుంది పూరి కి. ఒక ప్రైవేట్ చానెల్ తీరు మీద ఈ పోలీస్ ఆఫీసర్ పాత్ర ని అస్త్రం గా వుపయోగించుకున్నాడు. సందేహమే లేదు, అద్భుతం గా నచ్చింది ఆ ఎపిసోడ్ అందరికీ. పూరి కీ, ఆ చానెల్ వారికీ ప్రత్యక్ష గొడవలు వున్నట్టు ఎప్పుడూ బయటకి పొక్కలా. కానీ పూరి ఇలా చెయ్యడం ఇది రెండో సారి. (143 అనే చిత్రం లో కూడా కొంత ఈ ధోరణి కనిపిస్తుంది).

సరే, విషయం లోకి వద్దాం. ప్రత్యక్షమైన గొడవలు లేవు కాబట్టి, మన, సారీ, నా లాజిక్ ని బట్టి, ఆ చానల్ టవర్, ట్రాన్స్పాండర్స్ పూరి కి అంతగా నచ్చినట్టు లేవు కనుక తిట్టదలుచుకున్నాడు. అతని ఆరోపణ ఏమిటంటే "చానల్ రేటింగ్స్ పెంచుకోవడానికి విలువలు వదిలెయ్యటం, moral responsibility ని మంట కలపడం" అన్నట్టు గా చెప్పుకొచ్చాడు షియాజి పాత్రలో. "సెబాష్! మంచి ప్రశ్న వేసావ్", బాగా తీసావ్, enjoy చేసాం. ఇంత వరకూ బానే వుంది. కానీ, పూరి నిజంగా ఆలోచించాడా లోకం ఎలా వుందో, దేశం ఎలా వుందో, సొంత సినిమా పరిశ్రమ ఎలా వుందో అనే సందేహం కలగక మానదు. లేదా తెలిసి చేసుంటే, ఇదేదో ప్రత్యక్ష గొడవలు వున్నాయి కాబట్టి ఏకటమే పని గా పెట్టుకున్నాడా అనిపిస్తుంది.

రెండవది నిజమైతే నాకు మనస్సాంతి. ఆ ఎపిసోడ్ అలా తియ్యటం సబబే కాబట్టి. అలా కాకపోతే మాత్రం, ఆ చానెల్ వారి మీద ప్రగాఢ సానుభూతి. ఆ చానెల్ ప్రవర్తనని నేను సమర్ధిస్తున్నాను అనుకుంటే తప్పు. వాళ్ళని ఒక్కళ్ళనే ఏకటం ఇబ్బంది కలిగించిన విషయం. (ఇది సినిమా, నిడివి 64,000 అడుగులే, 2:25 నిమిషాలే, ప్రపంచం లో వున్న అన్ని చానెల్స్ చేసే నేరాలూ, ఘోరాలు చూపిస్తూ కూర్చుంటే, "ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే, కుర్రాళ్ళంతా చుట్టూ మూగారే" లాంటి ఆణి ముత్యాలు పెట్టడానికి పీలెక్కడుంటుందీ?" అని ప్రశ్నించాడు నా లోని కిరీటి (పార్ధు ఆత్మ)) "లారీ ఢీ- ముగ్గురు ఢా", ఒక పక్క విషాదం లో వుంటే, "ప్రాస" కావల్సి వచ్చిందా నీకు? అంటూ ఒక వ్యంగ్యమైన డైలాగ్. మర్చిపోయినట్టున్నాడు పూరి అదే news item వెనుక పేజ్ లో

"మా పోకిరి చేస్తున్నాడు 50 రోజులనుండి ఆంధ్రా ప్రేక్షకుల గుండెల్లో కిరికిరి" అంటూ ఒక ad ఇచ్చిన వైనం.

"వాడి దగ్గర interview తీసుకుంటారు, మా దగ్గర interview తీసుకుంటారు, ఏం మీకు లేదా social responsibility వాడిని పట్టుకోవాలని?" అంటూ ఇంకోటి. అప్పుడప్పుడు చదువుతుంటాం, "వాస్తవానికి దగ్గరగా వుండాలని ఫలానా దర్శకుడు మాఫియా వాళ్ళ జీవన శైలిని పరిశీలిచడానికి temporary గా 2nd షిఫ్ట్ లో వాళ్ళ గాంగ్ లో పనిచేస్తున్నారనో, లేదా డైరెక్ట్ గా ఆ మాఫియా లీడర్ ని ఒక ప్రత్యేక పాత్ర లో వేయిస్తున్నారో" లాంటివి. మరి సినిమా పరిశ్రమ ఎంత వరకూ మోరల్ responsibility తీసుకుంటోంది? సగం సినిమాలకి తెర వెనుక పాత్రధారులు ఈ బడా లాండ్ మాఫియా లీడర్ లే అనే విషయం అనదరికీ తెలిసినదే కదా. అసలు సినిమా వాళ్ళ మోరలే responsibility గురించి మాట్లాడటం మొదలెడితే "రీములు సరిపోవు రీళ్ళు కావాలి".

ఒక పక్క వరదలొచ్చి జిల్లాలు అతులాకుతలం అవుతుంటే అదే TV లలో వీళ్ళ interview లూ, విజయోత్సవ సభలు! "చాలా ఆనందం గా వుంది, అన్ని area ల నుండీ buyers తెలిగ్రామ్ లు ఇచ్చి, 15 పైసల కార్డ్ లు రాసి మరీ చెపుతున్నారు ప్రేక్షకుల response అద్భుతం గా వుంది అని, అందుకే ఇంకో 20 print లు ప్రింటాం" అని నవ్వు మొహాల పులుముకుని మరీ చెపుతుంటారు. బాగా గుర్తు మా ఫ్రెండ్ బోసు గారు చెపుతుండే వారు. ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి హత్య జరిగి రాష్ట్రం అంతా అస్తవ్యస్తం గా వున్నప్పుడు, అప్పటి కే తమ హీరో నటించిన చిత్రం సూపర్ హిట్ అయి, 40,45 రోజులు పూర్తి చేసుకుని వుండటం తో, డైరెక్ట్ 50 days record ఎక్కడ మిస్ అవుతుందో అని, ఒక నగరం లో, ఆ theatre యాజమాన్యం open చెయ్యటానికి నిరాకరిస్తే, distributor మొదలుకుని, ఇంచుమించు హీరో వరకూ రంగ ప్రవేశం చేసి "record" ల కోసం అల్లరి మూకలు తిరుగుతున్నా కూడా షో లు ఆడించడం. వారికి ఎటువంటి రెస్పాంసిబిలిత్యే లు వున్నాయి మరి ఎవరికి తెలుస్తుంది. "ఎవడి publicity వాడిది? ఎవడి ప్రెసెంటేషన్ స్టయిల్ వాడిది?" మీ సినిమా లో డైలాగ్ మర్చిపోయినాట్టున్నారు. సరే, ఈ చెత్తంతా ఎందుకంటే, ఈ సారి చూసినప్పుడు, ఆ ఎపిసోడ్ ఎంజాయ్ చెయ్యలేకపోయా, పైపెచ్చు ఇది ఎంత వరకూ సమంజసం అని బోడి ఆలోచనలు చెయ్యటం మొదలెట్టింది బుర్ర.

దాని పర్యవసానమే ఈ తిక్క, పైత్యం పూరి సినిమా లో హీరో మాదిరి. మునుపటికెవడొ రోగం వాడు కనిపెట్టాడట, మందూ వాడే కనిపెట్టాడట. అదే ప్రశ్న నే వేసుకున్నా "నీకుందా అసలు social responsibility?" అని. అదిగో అప్పుడే, అక్కడే దొరికింది నా ప్రశ్న కి సమాధానం. "అబ్బా! ఆపి పడుకోండి ఆర్టికల్స్ మీరూను, మళ్ళీ పొద్దుట 4:30 కే sale Kohls లోనూ, Sears లోనూ" అంటూ మా ఆవిడ, సగం నిద్ర లో లేచి.

-పార్థూ

---

మీ సూచనలూ సలహాలు రచయిత పార్థూ కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి